క్లుప్తంగా

కూరగాయల పంపిణీ



సంగెం: పితృ అమావాస్యను పురస్కరించుకుని మండలంలోని గవిచర్ల దళితవాడలో ఉచితంగా కూరగాయల పంపిణీ చేశారు. బొల్లికుంటకు చెందిన బొజ్జం భిక్షపతి జ్ఞాపకార్థం కుమారులు వీరన్న, వెంకన్న, తిరుమల్ 70 కిలోల వివిధ రకాల కూరగాయలను 80 మంది పేదలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అచ్చ నాగరాజు, మాజీ సర్పంచ్ బాషిపాక యాకూబ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాషిపాక రమేష్, మహబుబ్‌పాషా, నర్సయ్య, ఏలియా, ప్రభాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్ధినేని సేవలు చిరస్మరణీయం



దేవేందర్‌రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌నాయక్

పర్వతగిరి : మాజీ ఎంపీపీ వర్ధినేని దేవేందర్‌రావు సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం దేవేందర్‌రావు 6వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, నాయకులు గంగాధర్‌రావు, సునీల్‌రావు, మల్లికార్జున్, జనార్ధన్, మార్కండేయ, సూరయ్య, పూర్ణం, సమ్మయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన యూత్ అసోసియేషన్ బాధ్యులు



పర్వతగిరి : మండలంలోని వడ్లకొండ స్నేహ జ్యోతి యూత్ అసోసియేషన్ బాధ్యులు ఆదివారం ఎస్సై బోగం ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవీ శరన్నవరాత్రి 14వ వార్షిక ఉత్సవాల్లో భాగంగా ఎస్సైని కలిసి శాలువాతో సత్కరించారు. ఎస్సైని కలిసిన వారిలో యూత్ సభ్యులు చందసాని అనిల్‌కుమార్, వడ్డె రాంబాబు, రాజు, సునీల్, రాజశేఖర్, హరీష్, సతీష్, రాజ్‌కుమార్, సాయికుమార్, దేవరాజ్, శివశంకర్, దేవి, తదితరులు ఉన్నారు.

వింత దూడ జననం



దుగ్గొండి : పొట్టలో ఎలాంటి అవయవాలు లేకుండా దూడ జన్మించిన సంఘటన మండలంలోని మైసంపల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గంగారపు తిక్కనకు చెందిన పాడిగేదె నెలలు నిండటంతో ఆదివారం ఉదయం గోపాలమిత్ర ఇజ్జగిరి కుమారస్వామికి ఫోన్ చేయడంతో ఆయన వచ్చి గేదెకు డెలివరీ చేశాడు. పుట్టిన దూడ కాళ్లు, తల ఉండి వెన్నుపూస లేకపోవడంతో పాటు కడుపులో ఎలాంటి అవయవాలు లేకుండా జన్మించింది. తల్లి నుంచి బొడ్డుతాడును తొలగించిన మరుక్షణమే దూడ మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు తండోపతండాలుగా తరలివచ్చి దూడను సందర్శించారు.

చికిత్స పొందుతున్న ఒకరి మృతి

ఆత్మకూరు : ఆర్థిక బాధలు తాళలేక జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన మండలంలోని నీరుకుళ్ల శివారులోని కందిబండలో చోటు చేసుకుంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. కందిబండకు చెందిన అర్షం నవీన్(48) కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది ఈనెల19వ తేదీన పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం మరో ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆదివారం అక్కడి నుంచి మళ్లీ ఎంజీఎం తరలిస్తున్న క్రమంలో మృతిచెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, పిల్లలున్నారు. భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సంగెం : బతుకమ్మలు తీసుకెళ్తున్న మహిళలు



ఖానాపురంలో..



దుగ్గొండి: నాచినపల్లి రామాలయం ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

పూల పండుగ బతుకమ్మ షురూ

జిల్లాలోని పలు గ్రామాల్లో ఆదివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభయ్యాయి. పెద్దల అమావాస్యను పురస్కరించుకుని పలువురు తమ పూర్వీకుల పేరున శ్రాద్ధకర్మలు నిర్వహించారు.బ్రాహ్మణులకు స్వయంపాకం అందించారు. మహిళలు ఉదయం నుంచి తంగేడు, గునుగు, బంతి, చామంతి, మందార, సీతజడ, గుమ్మడి తదితర పూలను సేకరించి వాటిని ఒక క్రమ పద్ధతిలో పేర్చి పసుపు గౌరమ్మతో ఇంట్లో ఘనంగా పూజించారు. సాయంత్రం ఆలయాలు, పురవీధుల్లో మహిళలు బతుకమ్మను కీర్తిస్తూ పాటలు పాడుతూ ఆటలు ఆడారు. అనంతరం ఒకరి నొకరి వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. అనంతరం చెరువులు, వాగులు, కాలువల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. బతుకమ్మ వేడుకలతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.ఎలాంటి సంఘటనలు జరుగకుండా ఎస్సైలు, గ్రామ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు.

– సాక్షి, నెట్‌వర్క్



పర్వతగిరి : మండల కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బతుకమ్మలతో తల్లీ కూతురు



నర్సంపేట: పట్టణంలోని సుభాష్‌రోడ్డులో..



చెన్నారావుపేటలో..



దుగ్గొండి : బతుకమ్మలతో మహిళలు, యువతులు



నర్సంపేట రూరల్ : సర్వాపురంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నల్లబెల్లి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నల్లబెల్లి : బతుకమ్మ ఆడటానికి వెళ్తున్న మహిళలు, యువతులు, చిన్నారులు



నర్సంపేట : పట్టణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నర్సంపేటలో..



వర్ధన్నపేట : బతుకమ్మ ఆడటానికి వస్తున్న చిన్నారులు



నర్సంపేట : వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటున్న మాజీ కౌన్సిలర్ రుద్ర మల్లీశ్వరి

హక్కుల కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలి

- టఫ్ ఛైర్మన్ చీమ శ్రీనివాస్



నెక్కొండ : మాట్లాడుతున్న శ్రీనివాస్



గీసుకొండ : శ్రీనివాస్‌కు స్వాగతం పలుకుతున్న తెలంగాణ ఉద్యమకారులు

నల్లబెల్లి/ఖానాపురం/నెక్కొండ/గీసుకొండ: తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం కుల, మతాలకతీతంగా ప్రజలందరూ మరో ఉద్యమానికి సిద్ధం కావాలని టఫ్ ఛైర్మన్ చీమ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టఫ్) చేపట్టిన బస్సు యాత్ర ఆదివారం మండల కేంద్రాలకు చేరుకుంది. స్థానిక నాయకులు పులమాలతో స్వాగతం పలికి శాలువాలతో సత్కారించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఉద్యమకారులు ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైయిందని విమర్శించారు. కార్యక్రమాల్లో రజినీకాంత్, రాజు, సాంబయ్య, సాంబరావు, భాస్కర్, కుమారస్వామి, రవి, సంపత్‌రెడ్డి, కొమ్మాలు, ఇంద్రసేనారెడ్డి, ఉద్యమకారుల ఫోరం జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హక్కులకు భంగం కలిగితే సహించేది లేదు

ఎల్‌జేఏసీ కన్వీనర్ దరావత్ రాజు



మాట్లాడుతున్న ఎల్‌జేఏసీ మండల కన్వీనర్ దరావత్ రాజు

దుగ్గొండి : లంబాడీల హక్కులకు భంగం కలిగిస్తే సహించేది లేదని ఎంతటి పోరాటాలకైనా తాము సిద్ధమని లంబాడీ జేఏసీ మండల కన్వీనర్ దరావత్ రాజు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబాడ కులస్తులంతా రాజకీయాలకతీతంగా ఐక్యం కావాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన తమ హక్కులకు కాలరాయడానికి కుట్రలు జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కో కన్వీనర్ బానోతు రవీందర్‌నాయక్, నాయకులు అజ్మీరా రవీందర్, దంజ్యానాయక్, జయరాంనాయక్, లావుడ్యా శ్రీనివాస్, రాజునాయక్, నవీన్, సమ్మయ్య, భాస్కర్, అజ్మీర తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నర్సంపేట : బాధితుడికి సీఎం సహాయ నిధి చెక్కును చెన్నారావుపేట మండలం ఖాదర్‌పేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ మహేందర్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో కూస వెంకట్‌రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ.16 వేలు మంజూరు కాగా ఆదివారం బాధితుడికి చెక్కును అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పుల దేవేందర్, సుదర్శన్, రాజు, మధుకర్, రాజేందర్, అశోక్, బుచ్చయ్య, యాదగిరి, వెంకటేష్, రవీందర్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కరుణాకర్ పాల్గొన్నారు. అలాగే లింగగిరికి చెందిన మాదారపు స్వామికి రూ.24వేలు, ఓరుగంటి వెంకటేశ్వర్లుకు రూ.8వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొమ్మనపల్లి గణేష్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చీకటి చిన్న రాజు, ప్రధాన కార్యదర్శి సప్పిడి సాగర్, ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొండా లక్ష్మణ్‌బాపూజీకి ఘననివాళి

నర్సంపేట : పట్టణంలోని అంగడిసెంటర్ మహాత్మా జ్యోతిబాపూలే ప్రాంగణం వద్ద బీసీ సంక్షేమ సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్‌కుమార్ యాదవ్, యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజుల ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి, జిల్లా కార్యదర్శి కురిమిల్ల రమేష్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్‌యాదవ్, మండల నాయకులు ఎలకంటి విజయ్‌కుమార్, నూనె రంజిత్, మారపాక రమేష్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్‌కుమార్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజుగౌడ్, పట్టణ కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

నడికూడ : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని బస్టాండ్ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం.. ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన మహ్మద్ సమీర్ తన తండ్రితో కలిసి బైక్‌పై కమలాపూర్ నుంచి నీరుకుళ్లకు వస్తున్నాడు. ఈ క్రమంలో నడికూడ బస్టాండ్ శివారులోని కెనాలపై వద్దకు చేరుకోగా ఒక్కసారిగా సైక్లిస్ట్ ఎదురయ్యాడు. దీంతో ఇరు వాహనాలు ఢీకొనగా సమీర్‌కు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. చికిత్స కోసం పరకాలలోని ఓ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

వైద్యశిబిరం ఏర్పాటు అభినందనీయం

పరకాల : నిరుపేదలకు ఉచిత వైద్యసేవలు అందించడం అభినందనీయమని ఎస్సై విఠల్ అన్నారు. స్వేరోస్ సహకారంతో యువ వైద్యులు పట్టణంలోని స్వర్ణగార్డెన్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. ఆర్థికం, అక్షరం, ఆరోగ్యం నినాదంతో ఒక నూతన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా స్వేరోస్ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమన్నారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మేకల చంద్రమోహన్, స్వేరోస్ నాయకులు శ్రీనివాస్, సుభద్ర, చక్రి, రాజు, రవి, అర్జున్, డాక్టర్ గణేశ్, డాక్టర్ నిహారిక, డాక్టర్ దివ్య, డాక్టర్ మౌనిక పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి జీపీ సిబ్బంది అంత్యక్రియలు



పద్మ మృతదేహాన్ని స్వర్గరథంలో వైకుంఠధామానికి తరలిస్తున్న జీపీ సిబ్బంది

దుగ్గొండి: కట్టుకున్న వాడు లేడు. పుట్టిల్లు లేదు.. మెట్టినిల్లు లేదు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మహిళ అకస్మాత్తుగా మృతి చెందింది. నా అనుకున్న వారు ఎవరూ లేకపోవడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన మండలంలోని నాచినపల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి కొన్నేళ్ల క్రితం లోడె పద్మ (45) సుదూర ప్రాంతం నుంచి పొట్టకూటి కోసం వలస వచ్చింది. మూతపడిన ప్రభుత్వం ఎస్సీ బాలుర వసతిగృహంలో నివాసం ఉంటుంది. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందింది. నా అనే వారు ఎవరూ లేక పోవడంతో జీపీ సిబ్బంది శ్రీరామోజు భిక్షపతి, పుట్టపాక రాజేందర్ అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామానికి చెందిన నాగరబోయిన మోహన్, ఖాజీ, రజినీకాంత్, హరీష్, శ్రవణ్, స్వామి, రమేష్, శ్రీకాంత్, శివ, మహేందర్, అఖిల్, సుధాకర్, రవి, రాజు తలా కొంత ఆర్థిక సాయం అందించి జేసీబీతో గుంత తీయించారు. జీపీ సిబ్బంది పంచాయతీ స్వర్గ రథంలో మృతదేహాన్ని తీసుకెళ్లి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ దృశ్యం పలువురిని కంటతడి పెట్టించింది.

సంప్రదాయం ఉట్టిపడేలా ఏర్పాట్లు ఉండాలి



పశువుల సంత, దామెర చెరువు కట్ట వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి, అధికారులు

పరకాల : తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ పండుగ ఏర్పాట్లు ఉండాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని పశువుల అంగడి , దామెర చెరువు వద్ద జరుగనున్న బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. బతుకమ్మ, దసరా ఉత్సవాలకు వేలాది మంది ఆడపడచులు హాజరుకానున్న నేపథ్యంలో తాగునీరు,పారిశుద్ధ్యం , లైటింగ్ వ్యవస్థ, భద్రత సదుపాయాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. ఆర్డీఓ డాక్టర్ నారాయణ, ఏసీపీ సతీశ్‌బాబు, శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ రాజేశ్వర్ రావు, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, శ్రీనివాస్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు సరికాదు



మాట్లాడుతున్న క్రాంతికుమార్

ఆత్మకూరు : కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆరోపణలు చేస్తే సహించేదిలేదని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండాల క్రాంతికుమార్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా సంఘాల చైర్మన్ అని చెప్పుకుంటున్న మాదాసి సురేష్ కాంగ్రెస్ నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీల మార్గదర్శకాలతోనే ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. పాడి గేదెలను విజయ డెయిరీ ద్వారా ఇచ్చినట్లు తెలిపారు. తమ ప్రమేయం లేకున్నా కావాలని విమర్శించడం సరికాదన్నారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.